
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్కలి
NAAC-'B' Grade

# పేద విద్యార్థులకు 'అభయం'




టెక్కలిలో పలువురు విద్యార్థులకు అభయం సేవాసంఘం ఆర్థికసాయాన్ని అందించింది. శాసనాం గ్రామానికి చెందిన రజిత పండా బీఎస్సీ నర్సింగ్‌లో సీట్ సాధించినప్పటికీ అడ్మిషన్ ఫీజు చెల్లించలేని ఆమె తండ్రి దైన్యస్థితిని తెలుసుకున్న అభయం ప్రతినిధులు సాయం చేసేందుకు నిర్ణయించారు. ఈ విషయాన్ని ప్రముఖ డెర్మటాలజిస్ట్ డాక్టర్ లింగాల రమేశ్ దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో ఆయన స్పందించి అడ్మిషన్ ఫీజు రూ.**8600** అందజేశారు. అలాగే ప్రభుత్వం టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పూడి వెన్నెల నేషనల్ లెవల్ ఫుట్ బాల్ మ్యాచ్‌కు సెలెక్ట్ అయింది. ఆమె ప్రయాణ ఖర్చులకు ఇబ్బంది పడుతుందని తెలుసుకున్న అభయం సేవాసంఘం రూ.2వేలను ప్రిన్సిపాల్ తెంబూరు గోవిందమ్మ చేతుల మీదుగా అందజేసినట్టు అభయం సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ లాడి కామేశ్వరరావు, సంఘ సభ్యులు సింహాచలం, బోయిన నాగరాజు, అద్దాల వీరభద్రాచారి, సత్య పాల్గొన్నారు.

–జనం న్యూస్, టెక్కలి


JANAM
జనం
EVENING DAILY
16-11-2022